GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 26-1-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# కాంగ్రెస్‌కు షాకుల మీద షాకులు

- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై విసిగిన సొంత కేడర్
- మెల్లమెల్లగా హస్తానికి చేయిచ్చి కారెక్కుతున్న పలువురు
- ఇటీవల కాంగ్రెస్ ను వీడిన మాజీ మేయర్ లతా ప్రేమ్ గౌడ్
- నేడు మాజీ వార్డ్ మెంబర్ నవీన్ ముదిరాజ్ వంతు
- మునుముందు ఇంకెందరో..?

**గండిపేట్, (క్రైంమిర్రర్) :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అసహనానికి గురవుతున్నారు.. సొంత పార్టీ పట్ల విసుగు చెందిన పలువురు ప్రముఖ నాయకులే ఏకంగా పార్టీని వీడి షాక్ ఇస్తున్నారు.. అధికార పార్టీని వీడి ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్ పార్టీలో చేరుతుండటంతో అంతటా కాంగ్రెస్ పార్టీ అయోమయంలో పడిపోతుంది.. సొంత కేడర్‌ను కాపాడుకోలేక.. పార్టీని వీడి బీఆర్ఎస్ లో చేరే వారిని ఆపలేక కాంగ్రెస్ నాయకత్వం చతికిలపడిపోతుంది.. బీఆర్ఎస్ పార్టీ మాత్రం నాయకుల చేరికలతో నియోజకవర్గంలో నూతన

2లో




# సందర్శకులను ఆకట్టుకున్న హస్తకళా ఉత్సవం...

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** మాదాపూర్ లోని శిల్పారామంలో చత్తీస్గడ్ గాంధీ శిల్పబజార్ హస్తకళా ఉత్సవం సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంది. బస్తర్ జిల్లాకు చెందిన గోండ్ పెయింటింగ్, మెటల్ క్రాఫ్ట్స్, వెదురుతో తయారు చేసిన వస్తువులు గురుఅలంకరణ వస్తువులు ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం ఒడిస్సి మరియు కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. శ్రీమతి సుస్మిత మిశ్ర శిష్య బృందం ఒడిస్సి నృత్య ప్రదర్శనలో శుక్లాం బరధరం, స్థాయి, శ్రీహరిస్తోత్రం, బసంత్ పల్లవి, సంజనిరి, తరంగ్, మొఖ్య అంశాలను దివ్యశ్రీ , ఆర్వీ, సౌమ్య, ఆద్య, సంప్రీతి, అంకిత, తన్వి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలో శ్రీమతి నిహారిక చౌదరి గారి శిష్య బృందం దంతం భజామి, బ్రహ్మాంజలి, జతిస్వరం, దశావతార శబ్దం, అన్నమాచార్య, శివ తాండవ స్తోత్రం, జావళి, కూచిపూడి తల్లికి వందనం మొదలైన అంశాలను సమన్వి, లాలిత్య, మనస్విని, శ్రీష్టి, శృతి, నిత్య, హిమాన్వి, క్రైరా, నైనికా, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



# వట్టిపల్లిలో శివనామస్మరణ
## వైభవంగా శ్రీ భవానిరామలింగేశ్వర స్వామి కళ్యాణం.

- నేడు అట్టహాసంగా రథోత్సవం.
- భక్తిశ్రద్ధలతో గౌడన్నల బోనాల సమర్పణ



2లో

# రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ కు షాకుల మీద షాకులు..!

ఉత్సాహాన్ని సంతరించుకుంటుంది.. ఇది ఇలాగే కొనసాగితే కాంగ్రెస్ ఖాళీ అయి బీఆర్ఎస్ పార్టీ కారు జోరు నియోజకవర్గంలో నిలువరించడం అసాధ్యమేనని రాజకీయ పండితులు భావిస్తున్నారు.. వివరాల్లోకి వెళితే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ సర్కిల్ 121 డివిజన్ కిస్మత్ పూర్ లో భారీ సంఖ్యలో పార్టీ చేరికలు, బహిరంగ సభ ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి, పార్టీ సీనియర్ నేత, మాజీ మండలి చైర్మన్ స్వామి గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ పటోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో మాజీ వార్డు మెంబర్ ఎం.వాసవి నవీన్ ముదిరాజ్, ఏ.రాములు యాదవ్, యేసయ్య, జావిద్ బేగ్, శశిధర్ రెడ్డి, మైనారిటీ నాయకులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, మహిళలు,కార్యకర్తలు దాదాపు 1000 మందికి పైగా పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలనఅమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తీవ్రంగా విమర్శించారు. మహిళలకు రూ.2500, రైతు రుణమాఫీ, మహిళలకు ఆర్థిక భద్రత, యువతకు ఉద్యోగాలు వంటి కీలక హామీలు కాగితాలకే పరిమితమయ్యాయని అన్నారు. మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో పాలనా లోపాలు, హైదరాబాద్ వద్ద సైబరాబాద్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజావ్యతిరేక విధానాల వల్ల ప్రజలు తీవ్ర నిరాశకు గురవుతున్నారని అన్నారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో తెలంగాణ ప్రాంతం నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో తీవ్ర వివక్షకు గురైందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో 10 సంవత్సరాల పాలనలో రైతు బంధు, మిషన్ భగీరథ, కాళేశ్వరం, దళిత బంధు వంటి పథకాలతో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తంగా మారిందని, అభివృద్ధి నిలిచిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ ఇంచార్జ్ పటోళ్ల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన ఎమ్మెల్యే అభివృద్ధి పేరుతో కాంగ్రెస్‌లోకి వెళ్లి, ఇప్పుడు రెండు పార్టీల పేర్లు చెప్పుకుంటూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. ఇది ప్రజల విశ్వాసానికి ద్రోహమని, రాజకీయ మోసమని విమర్శించారు. అలాగే కేసీఆర్ ప్రభుత్వం తీసుకువచ్చిన మెట్రో రైలు ప్రాజెక్టును రద్దు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఆ నిర్ణయానికి కారణమైన ప్రకాశ్ గౌడ్‌కే పూర్తి ఘనత దక్కుతుందని తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, హక్కులు, అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, మద్దెల ప్రేమ్ గౌడ్, రాజేంద్రనగర్ బిఆర్ఎస్ అధ్యక్షులు ధర్మారెడ్డి, నోముల రాము యాదవ్, కొంపల్లి జగదీష్ నేత, మైలార్ దేవ్ పల్లి డివిజన్ యువజన అధ్యక్షులు అక్కెం రఘు యాదవ్, దుర్గేష్, వెంకటేష్, గంగాని రవికుమార్, పెంట యాదవ్, సుధాకర్ గౌడ్, శాంతి కుమార్, శ్వాంతి నాయక్, మల్లీశ్వరి, జ్యోతి, మాధవి, మహేష్, ఉదయ్, చందు, చంద్రశేఖర్,శ్యాముల్, రాజ్ కుమార్, ఇంతియాజ్, ఇస్మాయిల్, తదితర పార్టీ నాయకులు, వివిధ కాలనీల ప్రజలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## గుంటుక వెంకటేశానికి జిల్లా ఉత్తమ ఏపీఓగా అవార్డు



**నల్లగొండ క్రైమ్ మిర్రర్:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, అమలులో విశేష ప్రతిభ కనబరిచినందుకు గాను, నాంపల్లి మండల అడిషనల్ ప్రోగ్రామ్ ఆఫీసర్, గుంటుక వెంకటేశం జిల్లా స్థాయి ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. మండల పరిధిలో ఉపాధి హామీ పనులను సమర్థవంతంగా నిర్వహించి, కూలీలకు ఉపాధి కల్పించడంలో ఆయన చూపిన చొరవను జిల్లా యంత్రాంగం గుర్తించింది. ఎంపిక విధానం జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని అధికారుల కమిటీ, వివిధ మండలాల్లో పథకాల అమలు తీరును పరిశీలించిన, అనంతరం వెంకటేశంను ఈ అవార్డుకు ఎంపిక చేసింది. క్షేత్రస్థాయిలో పనుల పర్యవేక్షణ, రికార్డుల నిర్వహణ, లక్ష్యాల సాధనలో ఆయన కనబరిచిన నిబద్ధతను కమిటీ ప్రత్యేకంగా అభినందించింది. ఈ సందర్భంగా నేడు గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా, నల్లగొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఈ పురస్కారాన్ని అందజేయనున్నారు. రాష్ట్ర మంత్రి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆయన ఈ గౌరవాన్ని అందుకోనున్నారు. నాంపల్లి మండలంలో ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ, జిల్లా స్థాయిలో గుర్తింపు పొందడం పట్ల, తోటి అధికారులు గ్రామస్తులు వెంకటేశంకు అభినందనలు తెలుపుతున్నారు.




## మునుగోడులో జాతీయ ఓటర్ల దినోత్సవం

### బారి ర్యాలీ,విద్యార్థుల ప్రతిజ్ఞ

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి,మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంచార్జీ తహశీల్దార్ నేలపట్ల నరేష్ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించి, ఓటు హక్కుపై అవగాహన కల్పించారు..70 సంవత్సరాలు పైబడిన ఓటర్లను సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహా గౌడ్,ఎంఈవో తల్లమల్ల మల్లేశం, అంగన్వాడి టీచర్లతో కలిసి శాలువాతో సన్మానించారు.. ఈ కార్యక్రమములో వివిధ శాఖల అధికారులు,అంగన్వాడి టీచర్లు,రెవెన్యూ శాఖ అధికారులు సిబ్బంది,విద్యార్థులు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు..



## వట్టిపల్లిలో శివనామస్మరణ- వైభవంగా శ్రీ భవానిరామలింగేశ్వర స్వామి కళ్యాణం.

**మర్రిగూడ క్రైమ్ మిర్రర్:** మండలంలోని వట్టిపల్లి గ్రామంలో వెలసిన ప్రాచీన, ఏకశిల శ్రీభవాని రామలింగేశ్వర స్వామి, జాతర ఉత్సవాలు కన్నుల పండుగగా జరుగుతున్నాయి. ఆదివారం స్వామివారి కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ముగిసింది. కోరిన కోర్కెలు తీర్చే దైవంగా ఖ్యాతి గడించిన, శ్రీరామలింగేశ్వర స్వామిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

**అబ్బురపరిచిన 'పద్మశాలీల' తక్షణ నేత.**

ఈ ఉత్సవాలలో ప్రధాన ఆకర్షణ పద్మశాలీలు సమర్పించే పట్టువస్త్రాలు. ఉమ్మడి వట్టిపల్లి గ్రామ పరిధిలోని, రాజపేటతండాకు చెందిన పద్మశాలీలు, కళ్యాణ వేదిక వద్దకు వస్తున్న మార్గ మధ్యంలోనే, భక్తులు చూస్తుండగానే అప్పటికప్పుడు, మగ్గంపై పట్టు వస్త్రాలను నేసి స్వామివారికి సమర్పించారు. ఏండ్ల నాటి ఈ అరుదైన సంప్రదాయం ఇప్పటికీ కొనసాగడం విశేషం. అప్పటి మాజీ సర్పంచ్ మారగోని వెంకటయ్య ఆధ్వర్యంలో, పునఃప్రారంభించిన ఈ జాతర ఉత్సవాలు, నేటికీ అదే ఉత్సాహంతో కొనసాగుతోంది.

**గౌడన్నల బోనాల సమర్పణ**

ఆలయ పరిధిలోని శ్రీ సురమాంబ కంఠ మహేశ్వర స్వామికి, గ్రామ గౌడ కులస్థులు భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించారు. శివసత్తుల పూనకాలు, డప్పు వాయిద్యాలు, భక్తుల కోలాహలం



మధ్య, బోనాల ఊరేగింపు వైభవంగా సాగింది. ఐప్రస్తుత సర్పంచ్ శిరసవాడ బిక్షమయ్య, భక్త బృందంతో జాతర ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. జాతరకు వచ్చే భక్తుల కోసం మామిడి ఇందిరమ్మ వెంకటయ్య, నీల నిర్మల మహేష్ లు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రథోత్సవ సంబరాలు జాతరలో భాగంగా, నేడు వట్టిపల్లి గ్రామంలో రథోత్సవం జరగనుంది. గ్రామ పురవీధుల గుండా సాగే స్వామివారి రథయాత్రను తిలకించేందుకు, ఆలయ కమిటీ సర్వం సిద్ధం చేసింది. "ఏకశిల రామలింగేశ్వరుడిని దర్శించుకుంటే సకల పాపాలు తొలగిపోతాయని ఇక్కడి భక్తుల నమ్మకం. ఈ పురాతన ఆలయ వైభవాన్ని కాపాడటం మన అందరి బాధ్యతగా గ్రామస్థుల నినాదం..

# విబి జిర్ఎంజి పథకం పై ప్రతిపక్షాలు దృశప్రచారాన్ని తిప్పికొట్టాలి

మండల అధ్యక్షుడు పొగర్తి సుధాకర్

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి:** గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వం లో విబి జిర్ ఎంజి (వికసిత్ భారత్ రోజ్ గార్) అజివిక మిషన్ గ్రామీణ్ పథకం 2005 చట్టం పార్లమెంట్ లో ఆమోదం పొందినందుకు బిజెపి నేలకొండపల్లి మండల కమిటీ హర్షం వ్యక్తం చేసింది, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరులు సమావేశం లో బిజెపి నేలకొండపల్లి మండల అధ్యక్షులు పొగర్తి సుధాకర్ మాట్లాడుతు ఈ చట్టం ఉపాధి కార్మికులకు ఒక వరం అన్నారు, ఈ పథకం ద్వారా ఉపాధి కార్మికులకు 125 రోజులు ఉపాధి హామీ లభిస్తుందని అన్నారు, అంతేకాక నిర్ణిత సమయంలో పని కల్పించనప్పుడు నిరుద్యోగ భత్యం అందించే నిబంధనను మరింత బలోపేతం చేశారు, మరియు వేతనాలు ఆలస్యంగా చెల్లిస్తే అదనపు పరిహారం చెల్లించే నిబంధన ఉంటుందని అన్నారు, ఈ చట్టం కింద 50 శాతం పనులను నేరుగా అమలు అయ్యే అవకాశం ఉంటుందని అన్నారు, అంతేకాక ఈ చట్టం ద్వారా చెరువులు పాఠశాలలు, ఆస్పత్రులు,అంగన్వాడీలు , రోడ్లు, కాల్వలు, షెడ్లు,ఇతర అవసరమైన మౌలిక సదుపాయల నిర్మాణ పనులు చేపట్టనున్నారని అన్నారు, ఇంకా ఈ చట్టం వ్యవసాయ అవసరాలను కూడా పరిగణలోకి తీసుకుంటుందని ,125 రోజుల ఉపాధికి హామీ ఇస్తూనే ఆయా రాష్ట్రాల ను బట్టి పంట సమయంలో సంవత్సరం



లో 60 రోజుల కాలానికి పథకం సంబంధిత పనులను నిలిపివేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించారు, ఈ పథకం అవకతవకలకు ఆస్కారం లేకుండా పారదర్శకతను పెంచుతుందని అన్నారు, ఈ పథకం పై ప్రతిపక్షాలు చేస్తున్న దృశప్రచారాన్నీ బూత్ స్థాయిలో ప్రతీ కార్యకర్త తిప్పికొట్టాలని , వాస్తవాలని వివరించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవింద రావు, కన్వీనర్, కో కన్వీనర్, సూరేపల్లి జ్ఞానరత్నం, కొదమగండ్ల స్వామి దాస్, నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, కొండా హర్షవర్ధన్,కాళంగి వెంకటేశ్వర్లు,పిట్టల సూరిబాబు,కందరబోయిన గోపి,దేశబోయిన వేణుబాబు, తదితరులు పాల్గొన్నారు

# కొండకల్‌లో సామూహిక హనుమాన్ చాలీసా 50వ వారం ఘనంగా

భక్తిశ్రద్ధల మధ్య కొండకల్ గ్రామంలో హనుమాన్ చాలీసా స్వర్ణోత్సవం

1200 మంది భక్తులతో కొండకల్‌లో హనుమాన్ చాలీసా మహోత్సవం

**క్రైమ్ శంకర్ పల్లి:** రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండలం కొండకల్ గ్రామంలో నిర్వహిస్తున్న సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం 50వ వారాన్ని భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరాంజనేయ స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక దీపారాధన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడికె కార్తీక్ హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ శ్రీరాముని ధర్మ పరాక్రమం, హనుమంతుని అపార బలం, ఛత్రపతి శివాజీ మహారాజ్ వీరత్వాన్ని వివరించారు. కుల, మత భేదాలకు అతీతంగా ఐకమత్యంతో హిందూ సమాజం కోసం అందరూ ఒక్కటిగా నిలవాలని పిలుపునిచ్చారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ముఖ్య కార్యకర్తలు హిందూ సమాజ విలువలు, భారతీయ సంప్రదాయాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమానికి సుమారు 1200 మంది భక్తులు హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ప్రత్యేక ఆకర్షణగా కొండకల్ గ్రామానికి చెందిన రహిళా అనే బాలిక చూడకుండా హనుమాన్ చాలీసా పఠనం చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తి వాతావరణంతో



నిండిపోయింది. "జై శ్రీ రామ్" నినాదాలతో పరిసరాలు మార్మోగాయి. అనంతరం హనుమాన్ దేవాలయంలో తీర్థ ప్రసాదాల పంపిణీ జరిగింది. అలాగే హనుమాన్ చాలీసాను చూడకుండా పఠనం చేసిన భక్తులకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండకల్ గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు మరియు వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మున్సిపల్ ఎన్నికలపై యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశం

మున్సిపల్ ఎన్నికల్లో 48 వార్డుల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి: షేక్ అజారుద్దీన్

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, (జనవరి 25):** మిర్యాలగూడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ భవన్‌లో ఆదివారం యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఎగ్జిక్యూటివ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి ఆదేశాల మేరకు జరిగింది. ఈ సందర్భంగా షేక్ అజారుద్దీన్ మాట్లాడుతూ.. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మిర్యాలగూడ పట్టణంలోని 48 వార్డులలో కాంగ్రెస్ జెండా ఎగిరేలా యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి వార్డులో ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి చేరవేయడంలో యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలని సూచించారు. అదేవిధంగా యువజన కాంగ్రెస్ చేపడుతున్న కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ఐవైసీ యాప్ ద్వారా అప్లోడ్ చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పర్వేజ్ ఖాన్, మండల అధ్యక్షులు పొట్టేపాక వినయ్, గాలం వేణు, చింతకాయల సురేష్, మహేష్ యాదవ్‌తో పాటు నియోజకవర్గ, మండల ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రెటరీలు, కమిటీ సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## పున్నం బ్రహ్మయ్య కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్రం ఏనుగుల రాకేష్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి:** నేలకొండపల్లి దీ=ూ పార్టీ మండల అధ్యక్షులు పున్నం బ్రహ్మయ్య గారి తల్లి గారైన క్రీవశేవ పున్నం అచ్చమ్మ గారు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రం నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి గారు ఈ రోజు ముజ్జుగూడెం గ్రామంలో వారి నివాసానికి వెళ్లి అచ్చమ్మ గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థించారు వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు... ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, కోనాయిగూడెం సర్పంచ్ కోటి సైదిరెడ్డి,ముజ్జుగూడెం సర్పంచ్ బొడ్డు వసంత, జిల్లా ఉద్యమకారుడు మరికంటి రేణుబాబు,సోషల్ మీడియా నాయకులు,నేలకొండపల్లి మండల,నాయకులు యూత్ నాయకులు,టౌన్ యూత్ నాయకులు,పాల్గొన్నారు.

# మునుగోడులో జాతీయ ఓటర్ల దినోత్సవం

భారీ ర్యాలీ,విద్యార్థుల ప్రతిజ్ఞ

మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి: జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి,మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంచార్జీ తహశీల్దార్ నేలపట్ల నరేష్ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించి, ఓటు హక్కుపై అవగాహన కల్పించారు..70 సంవత్సరాలు పైబడిన ఓటర్లను సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్,ఎంఈవో తల్లమల్ల మల్లేశం, అంగన్వాడి టీచర్లతో కలిసి శాలువాతో సన్మానించారు.. ఈ కార్యక్రమములో వివిధ శాఖల అధికారులు,అంగన్వాడి టీచర్లు,రెవెన్యూ శాఖ అధికారులు సిబ్బంది,విద్యార్థులు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు..






## నా ఓటు నా హక్కు, ఓటు హక్కు వినియోగమే ప్రజాస్వామ్యానికి పునాది..



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** అట్లేపల్లి లక్ష్మీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం, మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్, జె.పి. నగర్, ఎం.ఎ. నగర్, విడియా కాలనీ, ఆర్‌బిఆర్ ఎస్టేట్ ప్రాంతాలలో 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్‌కు చెందిన ప్రజానాయకులు రామప్రభు , ఓటు హక్కు వినియోగం, ఓటరు నమోదు ప్రాధాన్యతను వివరిస్తూ ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే బలమైన పునాది అని ఓటర్లకు అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి, యువకుడు తప్పకుండా ఓటరు జాబితాలో నమోదు చేసుకుని ఓటు వేయాలని, ఇప్పటికే ఓటర్లుగా ఉన్నవారు బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రామప్రభు మాట్లాడుతూ చాలా మంది ఓటర్లు ఎన్నికల సమయంలో ఓటు వేయడం లేదని, చదువుకున్న యువత ముందుకు వచ్చి ప్రజాస్వామ్య విలువలను ప్రజలకు వివరించి, మంచి నాయకత్వానికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. అదే స్ఫూర్తితో అట్లేపల్లి లక్ష్మీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

## ఘనంగా మియాపూర్ ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం..

### విద్యార్థినులకి రామప్రభు చే శానిటైజర్ కిట్లు పంపిణీ..

**మియాపూర్ క్రైమ్ మిర్రర్ :** మియాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల, మక్త మహబూబ్ పేట్ పాఠశాల లో అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా సంఘ సేవకులు, ప్రజా నాయకులు రామప్రభు చే విద్యార్థినులకు శానిటైజర్ కిట్లు పంపిణీ చేశారు. నేటి బాలికలే రేపటి మహిళలు సృష్టి కి జీవం పోసే మాతృ మూర్తులు, వారిని భూమి కి ఉన్న సహనం తో పోల్చిన , ఆకాశంలో సగం అన్న అతిశయోక్తి కాదు అలాంటి బాలికలు వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకుని శారీరకంగా, మానసికంగా బలంగా ఉండి అన్నీ రంగాలలో రాణించాలని, మహిళలు సంకల్పిస్తే సాధించలేనిది ఏది లేదు అంటూ నిరూపించాలని రామప్రభు అన్నారు. బాలికలందరికీ అంతర్జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యక్రమంలో పురుషోత్తం యాదవ్ ,రాచమల్ల నాగేశ్వర్ గౌడ్, నిమ్మల రామకృష్ణ, శేరిలింగంపల్లి కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్, రాజశేఖర్, గిరి, గంగాధర్, భాగ్యమ్మ, జ్యోతి, లతా, స్వరూప, ఎల్ల కల్పన లతో పాటు పాఠశాలల ప్రిన్సిపాల్ లు వసుంధర, శ్రీకాంత్, భాగ్య ,రేఖ, రాజుయాదవ్, అట్లేపల్లి లక్ష్మీనారాయణ ట్రస్ట్ , కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలి:పెద్దగోని మౌనిక గౌడ్

**చౌటుప్పల్.జనవరి 25. క్రైమ్ మిర్రర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక గౌడ్ తెలిపారు. ఆదివారం మునుగోడులోని శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ అధ్యక్షులు అబ్బనబోయిన రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ స్థాయి కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు,జిల్లా ఇంచార్జిలు దుబ్బాక చంద్రిక ,పాలడుగు నాగార్జున ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక గౌడ్ లు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మౌనిక గౌడ్ మాట్లాడుతూ…ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని, యువజన కాంగ్రెస్



బలోపేతానికి కృషి చేయాలని, రాబోయే మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు సైనికులుగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని మౌనిక గౌడ్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజక వర్గ కార్యవర్గ సభ్యులు,అన్ని మండలాల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శివభక్త మార్కండేయ స్వామి బ్రహ్మోత్సవాలు

**చౌటుప్పల్.జనవరి 25. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం ప్రాంగణంలో 40వ వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం రథసప్తమి పర్వదిన సందర్భంగా శ్రీ భావన ఋషి భద్రావతి దేవి కళ్యాణోత్సవ కార్యక్రమం వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణతో దేవస్థాన కమిటీ అధ్యక్షులు బడుగు జయప్రకాష్, ప్రధాన కార్యదర్శి గోశిక బాల నరసింహ కళ్యాణ కర్తలుగా వ్యవహరించగా దేవస్థానం కార్యవర్గము, దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యుల సమక్షంలో శాశ్వత సభ్యులు ఆర్థికంగా వస్తురూపేనా సహకరించిన దాతల సమక్షంలో కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్థికంగా వస్తురూపేన సహకరించిన దాతలకు స్వామివారి శేష వస్త్రాలతో అందించడం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణ కార్యక్రమాన్ని కనులారా వీక్షించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవస్థానం అధ్యక్షులు బడుగు జయప్రకాష్,ప్రధాన కార్యదర్శి గోశిక బాల నరసింహ,ఉపాధ్యక్షులు నోముల రఘునాథ్,గోశిక బాలాజీ,సహాయ కార్యదర్శి గోలి శ్రీనివాస్, గోశిక చంద్రకళ నరసింహ, కోశాధికారి బడుగు సుజాత



నర్సింహ, సాంస్కృతిక కార్యదర్శి బడుగు క్రాంతి కుమార్, ప్రచార కార్యదర్శి కర్నాటి జనార్దన్,సమన్వయ కార్యదర్శులు గుర్రం సంతోష్ కుమార్, బాల్యం అనిల్ కుమార్,ధర్మకర్తల మండలి సభ్యులు కందగట్ల బిక్షపతి,బడుగు లక్ష్మయ్య,చిక్క నరసింహ,గోశిక అంజయ్య,బడుగు శ్రీరాములు,గోశిక విఠలేశ్వర్ ,గుర్రం వెంకటేశం,గోశిక స్వామి, వనం ధనుంజయ, గుర్రం పాండురంగ,గోశిక నరసింహ, దేవాలయ ప్రధాన అర్చకులు గంజి నరసింహులు, బృహ శర్మ పాల్గొన్నారు.

## ఈ నెల 29 నుంచి కడ్తాల చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

### మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ కు ఆహ్వానం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కల్వకుర్తి) :**కడ్తాల్ మండల కేంద్రంలో వెలసిన శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 29 నుండి 3 వరకు జరగనున్నాయి. ఈ మేరకు ఆలయ అభివృద్ధి చైర్మన్ పాలాది ఆంజనేయులు స్థానిక మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మ రెడ్డితో కలిసి పలువురికి ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఆదివారం కడ్తాల్ మండల కేంద్రంలో మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ కు ఆహ్వాన పత్రిక అందజేశారు. వారం రోజులపాటు జరిగే బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఉత్సవాలను జయప్రదము చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మండల మాజీ రైతు అధ్యక్షుడు జోగు వీరయ్య, మాజీ వార్డు సభ్యులు మూడ అశోక్ నాయకులు పర్వత కుమార్ యాదవ్, క్యామ సత్యం తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మన్నే నరేందర్ ముదిరాజ్ పుట్టినరోజు వేడుకలు..



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** మియాపూర్ డివిజన్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నేత రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మన్నే నరేందర్ ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ లయన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ వారిని కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, దొప్పలపూడి వినోద్ చౌదరి ,శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము లు మన్నే నరేందర్ ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తో కలిసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ కేక్ కట్ చేయించి సాంప్రదాయ శాలువాతో ఆయనను సత్కరించడం సద్భావనకు చిహ్నంగా నిలిచింది.



## ఆత్మకూరు(ఎం)లో శ్రీ కనకదుర్గ అమ్మవారి ద్వితీయ వార్షికోత్సవం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం),జనవరి 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం వేద పండితులు బ్రహ్మశ్రీ జనగామ చంద్రశేఖర శాస్త్రి జనవరి 29 తేదీ నుండి ఫిబ్రవరి 01తేదీ వరకు వివిధ కార్యక్రమాలు జరుగుతాయని నిర్ణయించారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు ఏనుగు సుగంధిని సురేందర్ రెడ్డి దంపతులు మాట్లాడుతూ ఈ జనవరి 29న ఉత్సవాలు ప్రారంభిస్తామని 30న అమ్మవారికి కుంకుమార్చన హోమాలు, 31న చండీ హోమం ఊయల సేవ, ఫిబ్రవరి ఒకటిన బండ్లు బోనాలు అమ్మవారి సేవ జరుగుతాయని ఎక్కువ సంఖ్యలో భక్తులు హాజరై ఉత్సవాలను దిగ్విజయం చేయాలని కోరారు.గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి మాట్లాడుతూ ఉత్సవాలు విజయవంతం చేయటానికి మా వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, బిజెపి మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్,బొబ్బిలి ఇంద్రారెడ్డి,ఉప సర్పంచ్ మజ్జిగ నరేశ్,బిఆర్ఎస్ నాయకులు కోరె బిక్షపతి,సోలిపురం అరుణ,కోల లక్ష్మయ్య,గర్దాసు లింగయ్య, సిపిఐ గ్రామ కార్యదర్శి నర్సయ్య, పురుషోత్తం,ర్యాగటి మత్యగిరి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన లింగరాజుపల్లి సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం),జనవరి 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి సర్పంచ్ మరియు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఎర్ర సోమిరెడ్డి మర్యాద పూర్వకంగా కేంద్రం మంత్రి గంగాపురం కిషన్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.అనంతరం వారు లింగరాజుపల్లి గ్రామంలో ఉన్న సమస్యల గురించి వారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది.వారు సానుకూలంగా స్పందించడం జరిగిందని సర్పంచ్ తెలిపారు.వీరితోపాటు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువజన నాయకులు ఎర్ర నవీన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన జీవితానికి పార్కులు ఎంతో అవసరం

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్, జనవరి 25 (క్రైమ్ మిర్రర్) :** గాజుల రామారం డివిజన్ బాలాజీ లే ఔట్ నందు 45.00 లక్షల రూపాయలతో అభివృద్ధిచేసిన కాలనీ పార్కును బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తో కలిసి స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి గజిబిజి యాంత్రిక జీవితంలో మానసిక ప్రశాంతత, పిల్లలకు ఆటవిడుపు అందించడంలో పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ లేఔట్ సంక్షేమ సంఘం సభ్యులు, విశ్వనాథ్ రెడ్డి, అర్జున్ రావు, సతీష్ రెడ్డి, కాంతారావు, అనూప్ కుమార్, రవీందర్ రెడ్డి, సీతారామరెడ్డి, రాందాస్, కృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, కేశవ, కోటిరెడ్డి, కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవి యాదవ్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పుప్పాల భాస్కర్,



పోలే శ్రీకాంత్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అంజన్ గౌడ్, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, మక్సూద్ అలీ, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, సుంకరి చందు, గోవర్ధన్ రెడ్డి, దూలప్ప, చిన్నా చౌదరి, చంద్రశేఖర్ రెడ్డి, బాబీ చౌదరి, చెట్ల వెంకటేష్, రాములు గౌడ్, సమ్మయ్య యాదవ్, ప్రసాద్, నవీన్, శివా నాయక్, జునైద్, గౌస్, వాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడమే నా లక్ష్యం...బి కే ఆర్





**కుత్బుల్లాపూర్, జనవరి 25 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడమే నా లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బొంగునూరి కిషోర్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం డివిజన్ లో బి కే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫౌండేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి బస్తీలలో ఉంటున్నటువంటి పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించడమే ఏకైక లక్ష్యమని తెలియజేశారు. ఇకనుంచి నియోజకవర్గంలో కూడా వైద్య సేవలు మరింత వేగవంతం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కాంగ్రెస్ నాయకులు పండగ వెంకటేష్, శ్రీశైలం యాదవ్, సాధు యాదవ్, మహేష్, శివారెడ్డి, గణేష్, నరసింహారెడ్డి, జగన్ ముదిరాజ్, శివ గౌడ్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మాందాపురం గ్రామంలో 25 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సర్పంచ్ దంతూరి యాదమ్మ ఆంజనేయులు గౌడ్ తో కలిసి ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తుందని పేద ప్రజల కళ్ళలో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. అనంతరం10 లక్షల వ్యయంతో నిర్మించనున్న మహిళా సంఘ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,జిల్లా నాయకుడు పాలకూర వెంకటేశం గౌడ్,మాజీ ఎంపీటీసీ వంగాల అశోక్ గౌడ్,బత్తిని సహదేవ్ గౌడ్,ఉప సర్పంచ్ కుసంగి రాములు,వార్డ్ మెంబర్లు గ్రామపంచాయతీ స్థల దాతలు సోలిపురం ఉపేందర్ రెడ్డి,వెంకట్



రెడ్డి,మాజీ సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కూసంగి రాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు పల్సం నవీన్ గౌడ్,ఆయా శాఖల అధికారులు మండల నాయకులు యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్ఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ చెరువు వలన దోమలతో బెంబేలెత్తుతున్న స్థానిక ప్రజలు

- దోమలవలన మలేరియా, డెంగ్యూతో రోగాల బారిన పడుతున్నాం
- డ్రోన్ సహాయంతో చెరువు పరిసర ప్రాంతాలలో దోమల నివారణ చర్యలు చేపట్టిన కాలనీవాసులు



**కూకట్ పల్లి, జనవరి 25 (క్రైమ్ మిర్రర్) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు పై స్థానికంగా ఉన్న కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు దోమలపై దండయాత్రను ప్రకటించారు. దీనిలో భాగంగా సొంత ఖర్చులతో చెరువు పరిసరాలు మొత్తం డ్రోన్ సహాయంతో నివారణ చర్యలను చేపట్టారు. భవ్యాస్ తులసి వనం, నవోదయ కాలనీ, మాధవి నగర్, జయనగర్, రామ్ కి విల్లాస్, శిల్పా బృందావనం కాలనీలో ఉండే ప్రజలందరూ జేఏసీగా ఏర్పడి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం అయితే చాలు విపరీతంగా ఇండ్లలోకి చేరి దోమలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, డెంగ్యూ మలేరియా వ్యాధులు ఎక్కువ అవుతున్నాయని అన్నారు. అధికారులకు ఎంత చెప్పినా పట్టించుకోవడంలేదని అనేక ఫిర్యాదులు చేస్తే చెరువులోకి మురుగునీరు రాకుండా చేశారే తప్ప దోమల నివారణ చేయకుండా వదిలేశారని అందుకనే తమందరం కలిసి జేఏసీగా ఏర్పడి సొంత నిధులతో ఈ చర్యలు చేపట్టామని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఈ చెరువు అభివృద్ధి చేసేందుకు సి.ఎస్.ఆర్ కింద భవ్యస్ ఆనంద్ ప్రసాద్ సిద్ధంగా ఉన్నారని, సరైన బౌండరీలను ఏర్పాటు చేసి వారికి అప్పగిస్తే తన సొంత నిధులతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారని కాలనీ అసోసియేషన్ సభ్యులు వెల్లడించారు.

# ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలి



- ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయం
- టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, జనవరి 25 (క్రైమ్ మిర్రర్) :** మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు నిర్వహించుకుని వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యంగా ఉండగలుగుతారని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. బాలాజీ నగర్ డివిజన్, కైతలాపూర్ రాఘవేంద్ర సొసైటీ కమ్యూనిటీ హాల్లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ జిట్టా రమ్యకృష్ణ, సునీల్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం, వసుంధర ఆస్పటల్ వారి సహకారంతో హెల్త్ క్యాంప్ కార్యక్రమానికి కుకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం బస్తీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై బండి రమేష్ కి బస్తీ సభ్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, తూము మనోజ్, రాఘవేంద్ర సొసైటీ అధ్యక్షురాలు కైలా, యూత్ కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా సుశీల్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు మహేష్, బస్తీ సభ్యులు రూప, స్వామి గౌడ్, బీరప్ప, లక్ పతి, వెంకటేష్, సతీష్, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యుఐ నాయకులు పాల్గొన్నారు.

# చింతలను తీర్చే చిత్తారమ్మ తల్లి భక్తులందరి కరుణించి కాపాడాలి..

- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జనవరి 25 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజుల రామారం డివిజన్ చిత్తారమ్మ దేవి జాతర కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ చింతలను తీర్చే చిత్తారమ్మ తల్లి భక్తులందరి కరుణించి కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాచకొండ బాల్ రాజ్, కమిటీ సభ్యులు నర్సింహ ల, శంకర్ రెడ్డి, వంశీ గౌడ్, కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవి యాదవ్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అంజన్ గౌడ్, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, సుంకరి చందు, గోవర్ధన్ రెడ్డి, దూలప్ప, చిన్నా చౌదరి, చంద్రశేఖర్ రెడ్డి, బాబీ చౌదరి, చెట్ల వెంకటేష్, రాములు గౌడ్, సమ్మయ్య యాదవ్, ప్రసాద్, నవీన్, శివా నాయక్, జునైద్, గౌస్, వాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మత్స్యకారునికి ఎన్ ఎఫ్ డి పి నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్ఫారం సర్టిఫికెట్ తప్పనిసరి

- డి ఎఫ్ సి ఎస్ జిల్లా డైరెక్టర్ గొడుగు బాల్ చందర్



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ డిజిటల్ ప్లాట్ ఫామ్ సర్టిఫికెట్ ప్రతి మత్స్యకారుడు తప్పనిసరిగా పొందే ఉండాలని డీఎఫ్ సీ ఎస్ జిల్లా డైరెక్టర్ గొడుగు భానుచందర్ సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా ఫిషరీస్ ఆఫీసర్ నరసింహారావు, జిల్లా అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు, జిల్లా డైరెక్టర్ గొడుగు భానుచందర్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు తమ సొసైటీలో ఉన్న ప్రతి ఒక్క 18 సంవత్సరాలు నిండిన సభ్యునికి నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్ఫారం సర్టిఫికెట్లు ఇప్పించాలని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే లోన్స్, స్కీమ్స్ ఇన్సూరెన్స్, ప్రతి దానికి కూడా ఈ యొక్క సర్టిఫికెట్ ఉంటేనే అన్నిటికీ అర్హత ఉంటుంది కనుక ఈ సర్టిఫికెట్ జిల్లాలో ప్రతి ఒక్క మత్స్యకారుడు మీకు దగ్గరలో ఉన్న సిఎస్సి సెంటర్లో దరఖాస్తు చేసుకొని సర్టిఫికెట్ పొందాలని తెలిపారు.

# గ్యార్మీ వేడుకల్లో పాల్గొన్న మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్



**కూకట్ పల్లి, జనవరి 25 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ చౌరస్తా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం కూకట్ పల్లి ఐడియల్ చెరువు వద్ద నిర్వహించిన గ్యార్మీ వేడుకలకు మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తూము మనోజ్, గౌస్, సమీర్, అహ్మద్, ఆమేర్, అఫ్రోజ్, నాని, అన్వూ, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రలోభాలకు లోనవ్వకుండా ఓటు హక్కు వినియోగించుకోవడం మన బాధ్యత



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా :** ఖమ్మం, మేరా యువ భారత్ సహకారంతో సయ్యద్ యూత్ క్లబ్ వారు జాతీయ ఓటర్ల దినోత్సవం రఘునాధపాలెం బీసీ డిగ్రీ వెల్ఫేర్ కళాశాల నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కె. మురళీధర్ రావు డిప్యూటీ తాసిల్దార్, పాల్గొని విద్యార్థులకు ఓటు యొక్క నమోదు అవశ్యకత గురించి వివరించారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం జనవరి 25 వ తేదిన ప్రతిష్టాత్మకంగా ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కలిగించే విధంగా ఎన్నికల కమిషన్ కొన్ని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలియజేస్తూ యువత ఉద్యోగ రంగంలోనే కాక రాజకీయ రంగంలో కూడా ప్రవేశించాలని, ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా డబ్బులు ఆశించకుండా నిజాయితీగా ఓటు వేయాలని తెలియజేశారు. విద్యార్థులతో మై ఇండియా మై ఓటు అర్థం వచ్చేలా విద్యార్థులు చేసిన ప్రయత్నం ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి, పాదయాత్ర నిర్వహించారు.

# ఖప్రజా అవసరాల కోసం వదిలిన స్థలాన్ని ఆక్రమిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్





**కూకట్ పల్లి, జనవరి 25 (క్రైమ్ మిర్రర్):** ప్రజాపయోగం కోసం వదిలిన ప్రతి గజం స్థలాన్ని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంటుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని వసంత నగర్ డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్ లో కబ్జాకు గురైన సుమారు ఎకరం స్థలాన్ని హైడ్రా గత శుక్రవారం తిరిగి స్వాధీనం చేసుకుంది. గత ప్రభుత్వంలోని నాయకులు, కొంతమంది గుండాలు పార్కు స్థలాన్ని కబ్జా చేసి రూములు వేసి దొంగ డాక్యుమెంట్లు సృష్టించారు. దీనిపై కాలనీవాసులు ఎన్నిసార్లు గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. ఈ సమస్యను స్థానికులు రమేష్ కి విన్నవించడంతో ఆయన సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే పార్కు స్థలాన్ని కాపాడాలని అధికారులను ఆదేశించడంతో హైడ్రా చర్యలు తీసుకుని కబ్జాలను తొలగించి స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేయడం జరిగింది. దీనిపై స్థానికుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. ఆదివారం పార్క్ వద్ద సమావేశం ఏర్పాటు చేసి రమేష్ ని ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. పార్కు స్థలాన్ని రక్షించేందుకు తమకు అండగా నిలిచినందుకు అభినందించారు. కాలనీలోని మౌలిక సమస్యలను వారు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీంతోపాటు 94 ఎకరాల గోపాల్ నగర్ లేఔట్ లో ఉండాల్సిన మరో రెండు పార్కు స్థలాలు సైతం కబ్జాకు గురి అయ్యాయని వాటిని కూడా హైడ్రా సహాయంతో తొలగించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ స్థలాలు, పార్కులు, చెరువులు, కుంటలు కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఇందుకు నల్లచెరువు, సున్నం చెరువు సాక్ష్యం అన్నారు. అంతకు ముందు కెపిహెచ్బి కాలనీ సిక్స్ ఫేస్ పరిధిలోని అబ్దుల్ కలాం పార్కును రమేష్ స్థానికులతో కలిసి సందర్శించారు. పార్కును పరిశీలించి అక్కడ అవసరమైన ఏర్పాట్లను చేస్తామని హామీ ఇచ్చారు. పార్కు నిర్వాహకులను అభినందించారు. స్థానిక కాంగ్రెస్ నాయకుడు వినోద్ ఆయా పార్కుల్లో ప్రజలు కూర్చునేందుకు సిమెంట్ బల్లలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, ప్రవీణ్ కుమార్, అప్పారావు, గంధం రాజు, చవ్వ శ్రీనివాస్, వినోద్ కుమార్, కిల్లరి శ్రీనివాస్, అరవింద్ రెడ్డి, రామారావు, రాజుగారు, సంధ్యా, రజిత, గోపాల్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ చైతన్య, శివారావు, సునీల్ రెడ్డి, కిరణ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరులో మార్పు ఎప్పుడు? నాయకుడిలో మార్పు ఎప్పుడు?

ఆత్మకూరు(ఎం)మాజీ జెడ్పీటిసి ప్రతికంఠం పూర్ణచందర్ రాజు



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం),జనవరి 25:** జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఓటర్లకు నాయకులకు శుభాకాంక్షలు. మనం ఎప్పుడు మారాలి వ్యవస్థను ఎప్పుడు మార్చాలి ఇదే ప్రకారం పోతే దేశం నాశనం అయిపోతుంది.అందరూ ఆలోచించే తరుణం ఆసన్నమైంది. "ఓటరుగా నేను అవినీతికి పాల్పడనని ప్రమాణం చేయాలి.నాయకుడిగా నేను అవినీతిని ప్రోత్సహించనని ప్రమాణం చేయాలి" ఆచరించాలి.అప్పుడే దేశం వ్యవస్థ సమాజం బాగుపడుతుంది.ఇందు కొరకై యువత నడుం బిగించి ముందుకు వెళ్లాలి. మేము 1995 నుండి ఎంపీపీగా జడ్పీటిసిగా రెండుసార్లు సర్పంచ్ గా మూడుసార్లు ఎంపీటీసీలుగా సింగిల్ విండో చైర్మన్గా పోటీ చేశాం గెలుపొందాము.కానీ ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా జనం ఓటు వేశారు. కానీ ఇప్పుడు ఏ పరిస్థితి వచ్చింది ఎలా మార్చాలి.జాతీయ ఓటరు దినోత్సవం రోజు అన్ని రాజకీయ పార్టీలు ఓటర్లు ప్రమాణం చేయాలి. ముందు ముందు జరిగే ఎన్నికల్లో మేము ఎటువంటి లాలుచి కాని అవినీతి చర్యలు కానీ చేయమని ప్రమాణం చేస్తే నిజమైన కార్యకర్త నాయకుడిగా ఎన్నికవుతారు.గ్రామ అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధి దేశ అభివృద్ధి జరుగుతుంది.అందు కొరకై ఒక ఉద్యమం చేపట్టాలి.అందుకు అందరూ అంగీకరించాలి.కాబట్టి అందరం ఉద్యమంలో భాగస్వామ్యం అవుదాం అంటున్న ఆత్మకూరు(ఎం)మాజీ జడ్పీటీసీ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు.

# జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీ

**చౌటుప్పల్.జనవరి 25. క్రైమ్ మిర్రర్:** ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వారి సూచనలకు అనుగుణంగా 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం 2026లో భాగంగా ఓటర్ల ప్రతిజ్ఞను యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలో గల కేజీబీవీ పాఠశాల విద్యార్థులతో పాటు స్థానిక మండల విద్యాధికారి గురువారావు,డిప్యూటీ తహశీల్దార్ పి.సిద్ధార్థ కుమార్,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కే.సుధాకర్ రావు, రెవెన్యూ స్టాఫ్ మరియు స్థానిక బూత్ లెవెల్ అధికారులు వలిగొండ రోడ్ వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ లో పాల్గొన్నారు. విద్యార్థులతో పాటు ప్రతిజ్ఞ చేసారు.కొత్తగా ఓటు హక్కు పొందిన ఓటర్లని,, 80 వయసు మీద ఉన్న ఓటర్లకు చిరు సన్మానం చేసి ఓటు ప్రాధాన్యత గురించి వివరించారు .




ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే ఏ బలమైన పునాది అని ఓటర్లకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు కలిగిన వారు తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.

# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ చిత్తరమ్మ దేవి జాతర మహోత్సవలు

ప్రత్యేక పూజలలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జనవరి 25 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం పరిధిలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ శ్రీ చిత్తరమ్మ దేవి జాతర సందర్భంగా, ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న ఆయన, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం జాతర నిర్వహణకు సంబంధించి పోలీస్ శాఖ, మున్సిపల్ శాఖలు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పును అమలు చేయండి

కోహెడలో ప్లాట్ ఓనర్ల ఆందోళన

**తుర్కయంజాల్, జనవరి 25:** ఆదిభట్ల సర్కిల్ తొర్రూరు డివిజన్ పరిధిలోని కోహెడలో జగన్నాథపురం ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. సర్వే నెంబర్ 131, 132లో 1989లో మూడు లే అవుట్లు వేశారని, అందులో సుమారు 350మంది ప్లాట్లను పలువురు కొనుగోలు చేశారని అన్నారు. అయితే ఈ సర్వే నెంబర్లలో ఆరు ఎకరాల భూమి తమదంటూ ఉప్పరిగూడకు చెందిన ఓ వ్యక్తి ఫేక్ సర్టిఫికెట్లు సృష్టించారని మండిపడ్డారు. నకిలీ పత్రాలతో ఇన్నాళ్లు న్యాయస్థానాలను, పోలీసులను, రెవెన్యూ అధికారులను మభ్యపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు 30ఏళ్ల నుంచి పోరాటం కొనసాగిస్తున్నామని చెప్పారు. ఇబ్బందులు తట్టుకోలేక కొంత మంది చనిపోయారని వాపోయారు. కాగా, తమ పోరాటం ఫలితంగా ఇటీవల హైకోర్టులో ప్లాట్ల ఓనర్లకు అనుకూలంగా తీర్పు వచ్చిందని తెలిపారు. అయితే జాయింట్ కలెక్టర్ తీర్పు కాపీని అమలు చేయడం లేదని ఆరోపించారు. జాయింట్ కలెక్టర్తో పాటు రెవెన్యూ అధికారులను కొందరు మేనేజ్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు తీర్పును జాయింట్ కలెక్టర్, రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ ఆదివారం రోజున ప్లాట్ల ఓనర్లు ఆందోళనకు దిగారు. జేసీబీలతో ప్లాట్లను చదును చేసేందుకు యత్నించారు. సమాచారం అందుకున్న పోలీసులు పెద్ద ఎత్తున తరలివచ్చి అడ్డుకున్నారు. ఈ క్రమంలో ప్లాట్ల ఓనర్లకు, పోలీసులకు మధ్య ఘర్షణ జరిగింది. జేసీబీలకు అడ్డంగా పడుకొని ఆందోళనకారులు నిరసన తెలిపారు. దీంతో కాసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

